తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

శనివారం 20 ఆగస్టు 2022 | 8 పేజీలు


## నా రాజీనామాతో మునుగోడు అభివృద్ధి



మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం వందలసార్లు అపాయింట్‌మెంట్ కోరితే స్పందించని కెసిఆర్ రాజీనామా చేస్తానని ప్రకటించకముందే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదంటే కేవలం తన రాజీనామా పుణ్యమేనని నియోజకవర్గ ప్రజలకు అర్థమైందన్నారు.

## విద్యుత్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఏంది

- ఆ నిర్ణయం ముమ్మాటికి దేశ ద్రోహపూరితమైన చర్యే

-రాజకీయ ప్రేరేపిత చర్యలతో రాష్ట్రాలను నిర్వీర్యం చేసే కుట్ర

-తెలంగాణ రాష్ట్రం రూపాయి కూడా బాకీ లేదు

-విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసే కుట్రలో భాగమే

-పేదలకు అందించే సబ్సిడీలను ఎత్తివేసేందుకే ఈ నిర్ణయం

-కేంద్రంపై మంత్రి జగదీష్‌రెడ్డి ఆగ్రహం



చండూర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త:

విద్యుత్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం ఏమిటని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. విద్యుత్ రంగం ఉమ్మడి జాతాలో నిదని అయితే విద్యుత్ సంస్థలపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోనిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు, అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం నిషేదం విధించడంపై మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే అది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన పేరొ క్న్నారు. విద్యుత్ కొనుగోలు, అమ్మకాలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోర్టు నుండి స్పష్టమైన ఆదేశాలు పొందిందని, అయినా కోర్టు తీర్పును ఉల్లంఘించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేందుకు బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని ఈ తరహా కుట్రలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. తద్వారా తెలంగాణ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, దళిత గిరిజనులకు అందించే సబ్సిడీలు ఎత్తి వేయాలి అన్నదే బిజెపి ఎజెండా అని ఆయన విమర్శించారు. జాతీయస్థాయిలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ....... మిగతా 2లో

## మర్రిగూడ చౌరస్తాలో పోలీసులు, అధికారుల నడుమ నెలకొన్న భూనిర్వాసితుల ఉద్రిక్తత



మర్రిగూడ, ఆగస్టు 19 ప్రభాతవార్త

చర్లగూడ, కిష్టరాయినిపల్లి భూనిర్వాసితుల ఆమరణ నిరహార దీక్ష శుక్రవారం నాలుగవ రోజుకు చేరింది. పోలీసులు, అధికారుల మధ్య ఉద్రిక్తత తీవ్ర స్థాయికి చేరుకుంది. నాలుగు రోజులుగా ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన బాడిగ శ్రీనివాస్, వల్లపు కేశవులు, వట్టికూటి నరేష్, శ్రీనివాసులు, రాజేష్, గోపాల్, లింగారెడ్డి, నర్సిరెడ్డి, వెంకటయ్య, లింగయ్యల ఆరోగ్య పరిస్థితులను ప్రభుత్వ వైద్యులు దీపక్ పరీక్షించారు. కొంత ఊరటగా ఉందని, ఇలాగే కొనసాగితే ....... మిగతా 2లో




## విద్యుత్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఏంది

(మొదటిపేజీ తరువాయి)

మంచి పేరు రావడం ఇష్టం లేకనే రాజకీయ ప్రేరేపిత నిర్ణయం తీసుకుందన్నారు. యావత్ భారతదేశంలో 24గంటల విద్యుత్ సరఫరా చేసే రా ష్ట్రా ంగం తెలంగాణ ఖ్యాతి గడించిందనే కేంద్ర ప్రభుత్వం ఈ తరహా ఆటంకాలు కల్పిస్తుందన్నారు. మోడీ సొంత రాష్ట్రాంలోనూ ఈ తరహా సరఫరా లేక పోవడంతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో కరెంట్ కోతలు ఉండడంతో విసిగిపోయిన ప్రజలు ఎక్కడ తిరుగుబాటు చేస్తారన్న మీ మాంసతోటే ఇటువంటి దుశ్చర్యలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. పైగా ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికత తోటి అన్ని రంగాలకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు మళ్లిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత చర్యతో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉందని, అది అక్కడితో ఆగకుండా దేశాభివృద్ధికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దేశ ద్రోహపూరితమైన నిర్ణయం తీసుకున్న బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై న్యాయం పరంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మర్రిగూడ చౌరస్తాలో పోలీసులు, అధికారుల నడుమ నెలకొన్న భూనిర్వాసితుల ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్య పరిస్థితి విషమించనున్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో ముంపు బాధితులు ఆందోళన చెందారు. వెంటనే ఆరుగురు యువకులు మర్రిగూడ చౌరస్తాలో విద్యుత్ హైటెన్షన్ టవర్‌ను ఎక్కి ఆందోళన చేపట్టారు. దీంతో ఆ ప్రాంతంలో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ట్రాన్స్‌కో అధికారులకు తెలియజేసి తక్షణం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయినప్పటికీ ఆందోళనకారులు సాయంత్రం వరకు టవర్ దిగలేదు. అర్థనగ్న ప్రదర్శన చేస్తూ చౌరస్తాను దిగ బ్బంధనం చేశారు. వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ప్రయాణికులకు ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. దేవరకొండ డిఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 50 మందికి పైగా పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. టవర్ దిగేందుకు పోలీసులు, సంబంధిత అధికారులు యువకులను కోరినప్పటికీ వారు దిగి రాలేదు. దేవరకొండ ఆర్డీవో గోపిరాంనాయక్ దీక్షా శిబిరం వద్ద నిరాహార దీక్ష చేపట్టిన బాధితులను సముదాయించడానికి వచ్చినప్పుడు వందలాది మంది భూనిర్వాసితులు ఆయనను అడ్డుకున్నారు. తిరిగి వెళ్లకుండా ఘెరావ్ చేశారు. చివరకు ఆర్డీవో మీ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేకంగా దృష్టిసారిస్తానని, ప్రభుత్వానికి తెలియజేసేందుకు సహకరించాలని, టవర్ ఎక్కిన వారంతా కిందకు దిగిరావాలన్నారు. శాంతించిన భూనిర్వాసితులు టవర్ పై నుండి యువకులను కిందకు దింపి వేశారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తమ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ స్వయంగా రావాలని టవర్‌పైనున్న యువకులు, మహిళలు, నాలుగు ముంపు గ్రామాల ప్రజలు భీష్మించి కూర్చున్నారు. శుక్రవారం ఉదయం అడిషనల్ జెసి భాస్కర్‌రావుతో మాట్లాడుతూ రూ. 20 లక్షల మేరకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని, పట్టణ పరిసర ప్రాంతాలలో 250 గజాల స్థలాన్ని కేటాయించి ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సిఎం కెసిఆర్ నాడు బహిరంగ సభలో ఇచ్చిన హామీల మేరకు ఇంటకొక ఉద్యోగం కల్పించాలని అధికారుల ముందు తమ డిమాండ్లను విన్నవించారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్లు రవి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య దీక్షా శిబిరం వద్ద పరామర్శించారు.

## పాఠశాలకు రూ. 30 లక్షల చెక్కు అందజేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 30 లక్షల చెక్కును శుక్రవారం తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పాఠశాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర భంగా గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలుపుకున్న రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద బాధితులను ఆదుకుంటానని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాధిత కుటుంబాలకు రూ. 23 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, అంగిరేకుల పాండు, రమావత్ సురేందర్‌నాయక్, గట్టుపల్లి నర్సింహారెడ్డి, పెద్ద ఎత్తున రాజగోపాల్‌రెడ్డి అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయి

నాంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, సంక్షేమ పథకాలే మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పసునూరు గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలకు చెందిన సుమారు 300 మంది మంత్రి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలను తన వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం వదిలేసి ప్రజా వ్యతిరేక బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉప ఎన్నికల్లో ఓడించాలన్నారు. నియోజకవర్గంలో రాజగోపాల్‌రెడ్డి పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, జడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, సామా వెంకటరెడ్డి, పోగుల వెంకటరెడ్డి, సర్దార్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రమోద్‌ను పరామర్శించిన మాజీ ఎంపి బూర

మునుగోడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా విషయాన్ని తెలుసుకున్న భువనగిరి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ శుక్రవారం ఆయన నివాసానికి వచ్చి ప్రమోద్‌కుమార్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్, బొడ్డు నాగరాజు, అనంతవీణ లింగస్వామి, లాల్ బహదూర్‌గౌడ్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అనాథ కుటుంబానికి దైద చేయూత

నకిరేకల్, ఆగస్టు 19 ప్రభాతవార్త

నకిరేకల్ పట్టణానికి చెందిన నిరుపేద పద్మశాలి సంగిశెట్టి శ్రీనివాస్ మృతిచెందడంతో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్‌గౌడ్, రియాజ్‌ఖాన్,చిట్టిప్రోలు యాదగిరి,పందిరి సతీష్,శంకర్,పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ సర్పంచి సతీష్ చెక్‌పవర్ పునరుద్ధరణ

కట్టంగూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త

మేజర్ గ్రామపంచాయతీ అయిన కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్ చెక్‌పవర్‌ను పునరుద్ధరిస్తూ జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఈనెల 17న ఉత్తర్వులు జారీ చేశారు. గత జులై 20న కట్టంగూర్ సర్పంచి చెక్‌పవర్‌ను జిల్లా పంచాయతీ అధికారి రద్దు చేసిన విషయం విదితమే. దీంతో చెక్‌పవర్‌ను రద్దు చేస్తూ ఎంపిడిఓకు చెక్‌పవర్‌ను కల్పిస్తూ డిపిఒ ఇచ్చిన ఉత్తర్వులపై సర్పంచి సతీష్ హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చెక్‌పవర్‌ను పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీచేశారు. కాగా సర్పంచి చెక్‌పవర్ రద్దు కావడం ఇది రెండవసారి. గతంలో ఒకమారు రద్దుకాగా హైకోర్టు ఆదేశాలతో చెక్‌పవర్‌ను పునరుద్ధరణ అయిన విషయం విదితమే.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

కొండమల్లేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త

శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల రేయిన్బో ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీ కృష్ణుడు, గోపికలుగా అలంరించి మురిసిపోయారు. రేయిన్బో పాఠశాలలో విద్యార్థులు, చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారలతో అలంకరించారు. అనంతరం కృష్ణుని జననం గురించి సంస్కృతిక కార్యమాలు అలంకరించిని వలువులని ఆకట్టుకున్నారు. దీంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పోటాపోటీగా ఉట్లు కొట్టి పండుగను ఆస్వాదించారు. ఉదయం నుంచే దేవాలయాల్లో అటుకులు, బెల్లం, కలిపిన నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారం ఆనంద్ రెడ్డి, ప్రిన్సిపల్ ఫరీన్ సుల్తానా, బాలయ్య, యశ్వంత్, ప్రత్యూష, హాజీరా, శైలజ, నాగమణి, సువర్ణ, నిఖిత, విజయలక్ష్మి, నిరీక్షణ, ధనమ్మ, ధనలక్ష్మీ, మాధవి, శోభారాణి, దీపిక, సరస్వతి, వర్ష, పిఈటి సంధ్య. ఉమా, డ్యాన్స్ మాస్టర్ చిన్నా పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

డిండి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శుక్రవారం రోజున స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గవర్నమెంట్ హాస్పిటల్ యందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న,పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి,ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి ఫోటో అండ్ విడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి మిని ఫంక్షన్ 183వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో కమాలా సృష్టికర్త శ్రీ లూయిస్ జాక్విన్ దాగు చిత్రపటాని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంధం సురేష్ మాట్లాడుతు 1837 సంవత్సరంలో ఫ్రెండ్ ఫోటో గ్రాఫర్ లూయిస్ జార్ ముండే దాగురే అనే శాస్త్రవేత్త మొదటిసారిగా ఫోటో కెమెరాను కనుగొన్నారు. ఆ కాలం నుండి నేటి వరకు ఎన్నో సాంకేతిక వరమైన పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం సీనియర్ ఫోటో గ్రాఫర్లను కాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సయ్యద్ పాష, బోడిగే రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి బోడిగే శంకర్ గౌడ్, ల్యాబ్ సతీష్, యాదగిరి, ముత్యాలు, వెంకట్ రామకృష్ణ దీపా, రామకృష్ణ, మహేష్, మురళి, శ్రీను, జివిటి, మల్లేష్, చోటుబాయి, నాగరాజు, అరవింద్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో చెరుకుపల్లి విద్యార్థినుల ప్రతిభ

డిండి,ఆగస్టు 19 ప్రభాతవార్త

నల్లగొండలో జరిగిన స్వాతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తహా వేడుకలలో భాగంగా జిల్లా స్థాయి ఫ్రీడమ్ కప్ టోర్నమెంట్‌లో బాలికల కబడ్డీ విభాగంలో డిండి మండలం తరపున పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి బాలికలు జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా విద్యాధికారి భిక్షపతి గారి చేతుల మీదుగా ద్వితీయ బహుమతి అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను మండల ఎంఈఓ సామ్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి,పిఈటి లెనిన్ బాబు,తిరుపతయ్య, జయరాజు, సృజన,ధనమ్మ, ప్రభావతి, రమాదేవి, వేణు,లాల్‌సింగ్,అఖిల రవి,శ్రీను,రాహూఫ్,చెరుకుపల్లి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ముడి శ్రీను,వహీద్,రాంరెడ్డి,చాంద్ పాషా, రమేష్ తదితరులు అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి



నల్లగొండటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

నల్లగొండ పట్టణంలోని ఆర్‌టిసికాలనీలోగల శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవస్థాన కమిటీ ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నల్గొండ పట్టణం లోని ఆర్టీసీ కాలనీ లో కొలువై ఉన్న శ్రీకృష్ణ దేవాలయం లో గత ఎనిమిది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా స్వామి వారి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, పట్టణంలోని ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున మహిళలు స్వామి వారి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్లు దేవాలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదీ శిక్ష

నల్లగొండటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

గత 21 జూన్ 2020 రోజున నల్లగొండలో 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా ప్రాంగణానికి చెందిన చింతల గోపి పైన ఆయన బావమరిది ఒంటిపులి ప్రకాష్ తన తండ్రి వెంకటేశ్వర్లును హత్య చేసినాడు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపీసీ 302 సెక్షన్ ప్రకారం అప్పటి 1టౌన్ సి.ఐ యస్.సురేష్‌కుమార్ కేసునమోదు చేయగా నిన్న నిందితుడు చింతల గోపికి జీవిత ఖైదుతోపాటు రూ.ఐదువేల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి బి.జగ్జీవన్‌కుమార్ తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్తే చింతల గోపి నల్లగొండ మహిళా ప్రాంగణంలో నివాసం ఉంటూ తన కుమారుడికి పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి తన మామ వెంకటేశ్వర్లును బావమరిది ప్రకాష్‌ను ఆహ్వానించాడు. వారు కార్యక్రమం అయిపోయిన తరువాత బావ మరిది తన సొంత గ్రామానికి వెళ్లగా మామ అక్కడే ఉండి తన కూతురుతో తరుచూ గొడవ పడుతున్నావు ఎందుకు అని తన అల్లుడు గోపీని అడగగా వారి ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగి కోపంతో గోపి తన మామ వెంకటేశ్వర్లును కొట్టగా కింద పడ్డాడు. వెంటనే రోలు తో తల పైన గట్టిగా కొట్టడంతో వెంటనే హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మరణించారని వైద్యులు చెప్పారు.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు కోర్టుకి అందజేసి శిక్షపడే విధంగా చేసిన అప్పటి సి.ఐ సురేష్ కుమార్,ప్రస్తుత సి.ఐ గోపి,కోర్టు కానిస్టేబుల్ శంకరయ్యను జిల్లా యస్.పి రెమా రాజేశ్వరి అభినందించారు.

## వజ్రోత్సవాల్లో వృద్ధులకు పండ్ల పంపిణి

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

వజ్రోత్సవాల్లో భాగంగా మహిళా, శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో స్థానిక జిల్లాలోని ఆరు వృద్ధుల ఆశ్రమాల్లో పండ్ల పంపిణి మరియు బెడ్‌సీట్లు అందజేశారు. రాయగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేత వృద్ధులకు పండ్ల పంపిణి నిర్వహించారు. అలాగే చీమలకొండూర్‌లో సిడిపిఓ అధికారిణి, పెద్దకొండూర్ సాయియాదాద్రి వృద్ధాశ్రమంలో సర్పంచ్ నగేష్, దేశ్‌ముఖి గ్రామంలో సాంఖబృందావనం వృద్ధాశ్రమంలో, గోల్డెన్ ఏజ్ వృద్ధాశ్రమంలో సర్పంచ్ చేతుల మీదుగా, పెద్దపర్వతాపురంలోని సంధ్యా వృద్ధాశ్రమంలో సర్పంచ్ చేతుల మీదుగా వృద్ధులకు పండ్ల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ఉపెందర్‌రెడ్డి, డిపిఓ సునంద, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిప్యూటి డిఆర్‌డిపి నాగిరెడ్డి, ఎంపిపి నరాల నిర్మల, ఎంపిడిఓ నరేందర్‌రెడ్డి, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, సూపరిండెంట్లు, ఎఫ్ఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

### రాయగిరి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణి చేసిన ఏసిపి వెంకట్‌రెడ్డి

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

76వ భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాయగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలో రాచకొండ కమీషనరేట్ ఏసిపి వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిఐ వేణుగోపాల్, ఎస్సై హెచ్ రాఘవేందర్‌గౌడ్, వృద్ధాశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.

### వజ్రోత్సవాల సందర్భంగా ఈ నెల 20న రంగోలి కార్యక్రమం

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఈ నెల 20న జిల్లా వ్యాప్తంగ రంగోలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో, మండల స్థాయిలో మున్సిపాలిటీల్లో వార్డు స్థాయిల్లో ఈ రంగోలి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు దీనికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిడబ్ల్యూఓ, ఎంపిఓ, మున్సిపల్ కీషనర్ల ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ రంగోలి కార్యక్రమానికి ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాల వారు జిల్లాలోని అందరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగోలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అందమైన ప్రదేశాలు, ప్రకృతి, పక్షులు వివిధ రకాల ఫోటోలు తీసి టిపిజేఏ వారు ఇచ్చినందుకు ట్వీట్స్‌లో పోస్టు చేసి యున్నాను. అట్టి పోస్టుల ద్వారా మన జిల్లా 3వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి సునంద, కలెక్టర్ ఏఓ నాగేశ్వరాచారి, ఫోటోగ్రాపర్లు గందమల్ల రాజు, కృపానగరం ఫనిందర్, కొల్లోజు శివకుమార్, మొగిలిపాక కనకరాజు, జాకీర్, దేశ్‌పాండ్య, గుజ్జ నరేష్, అభిషేక్, కె.గణేష్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో అలరించిన కళాకారులు

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, హరితహారంపై తెలంగాణ సాంస్కృతిక సారది కళాకారులు ఆటపాటలతో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, పౌర సంబందాల శాఖ అధికారి సూచనల మేరకు అడ్డగూడూరు మండలం గోవిందాపురంలో నిర్వహించారు.

## సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

ఈ నెల 22,23న యాదాద్రి భువనగిరి సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన హమాలి కార్మికుల సమావేశానికి ఇమ్రాన్ హాజరై మాట్లాడుతూ మొత్తం కార్మికవర్గం కోసం, ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభల్లో కార్మిక వర్గం హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ నెల 22న గంజ్ మార్కెట్ యార్డులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ మాజి ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు, ఈ నెల 23న రాయగిరి లింగబసవ గార్డెన్‌లో ప్రతినిధుల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల శోభన్‌బాబు, చొప్పరి సత్తయ్య, ముదిగొండ బస్వయ్య, వల్దాస్ నర్సింహ, శివ, సత్యనారాయణ, రాజు, పరుషరాములు, శ్రీను, అంజయ్య, జహంగీర్ నర్సింహ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం ఆద్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణంలోని కుమ్మరి వాడలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆద్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్ ఆగమల్లు రామకృష్ణ, వడిచెర్ల లక్ష్మీకృష్ణ యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా పిసిసి మాజి కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉట్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు రావుల రాజు, జిట్టంగి శంకర్, శంకుబుద్ధి సత్యనారాయణ, దాసరి కొమురయ్య, ఉడుత ఆగమల్లు, డాకూరి ప్రకాష్, పచ్చాల జగన్, వల్లాల నాగులు తదితరులు పాల్గొన్నారు.

మాంటెస్సోరి స్కూల్‌లో..

పట్టణంలోని మాంటెస్సోరి హైస్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు శ్రీకృష్ణుని గోపికల వేషాదరణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పావణి, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే జీనియన్ స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హెచ్ సత్యనారాయణ, ఏఓ గోపగాని రవిగౌడ్, కొంరెడ్డి శ్రీకాంత్, చంద్రం, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

పట్టణంలోని ఇంధిరానగర్‌లో బర్రె నర్సమ్మ ఆకస్మికంగా మృతిచెందగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ రూ.5000 ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ నర్సమ్మ కుటుంబ సభ్యులు దైర్యంగా ఉండాలని వారిని ఆర్ధికంగా ఆదుకుని ప్రభుత్వపరంగా ఎక్సిగ్రేషియా అందించడం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, వెంకటయ్య, అంజనేయులు, అర్జున్, ప్రభాకర్, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### త్రైత ప్రభోదకుల ఆద్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

కృష్ణాష్టమి సందర్భంగా గాంధినగర్‌లోని త్రైతసిద్ధాంత ప్రచారకులు ఏర్పాటు చేసిన కృష్ణ భగవానునికి కౌన్సిలర్ పంగరెక్కల స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రైత ప్రభోదకులు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, వడిచర్ల కృష్ణ యాదవ్, బీరకాయల దేవేందర్, బీరకాయల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### రెన్యువల్ చేసిన మడిగలను తక్షణమే రద్దు చేయాలి

భువనగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

కౌన్సిల్ ఆమోదం లేకుండా రెన్యువల్ చేసిన మడిగెలను లక్షణమే రద్దు చేయాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనర్ ఆదేశాలు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని ఖబ్జా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. 2021లో పాత మున్సిపల్ ఆఫీసు పక్కనగల మడిగెలను టెండర్ ప్రక్రియ ద్వారా ఎవరైతే చేజిక్కించుకున్నారో అట్టి మడిగెను నిబంధనలకు విరుద్దంగా చేజిక్కించుకుని మున్సిపల్ స్థలాన్ని ఆక్రమిస్తూ ఖబ్జా చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌరంకొండ వెంకటేశ్, ఈరపాక నర్సింహ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పడిగెల ప్రదీప్, మైనార్టీసెల్ జిల్లా చైర్మన్ మజార్, బబ్లూ, బాబ, నాయకులు వడిచర్ల శరత్ యాదవ్, కుమార్, దాసరి మదు తదితరులు పాల్గొన్నారు.

### పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామ శివారులోని సాయిమెటల్ ఇండస్ట్రీయల్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను పరిగనలోని తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ కోసం జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కంపెనీలు నిర్వహించే బ్లాస్టింగ్‌తో గ్రామ సమీపంలోని ఇండ్లు పగుల్లు సంబవిస్తున్నాయని, దుమ్ము, దూలి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సురేష్ బాబు, చౌటుప్పల్ ఆర్డిఓ సూరజ్‌కుమార్, తహశీల్దార్ వీరబాయి, చౌటుప్పల్ రూరల్ సిఐ వెంకటయ్య, స్థానిక ఎస్సై సైదిరెడ్డి, జిబ్లక్‌పల్లి గ్రామ సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి, నాయకులు పగిళ్ల రాంరెడ్డి, లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, ముద్దం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలను ఆదుకోండి

మోటకొండూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడె దుఖంలో ఉన్న అనాథ పిల్లలు దాతల కోసం, ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిట్టిగల్ల జంగమ్మ వెంకటేశ్‌లకు ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో వెంకటేష్ మృతిచెందగా ఇటీవల వారం రోజుల క్రితం జంగమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో వారి పిల్లలు అనాథలుగా మారారు. దాతల సహాయం కోసం, ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

### పశు వైద్య శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

గుండాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:

జిల్లా పశు వైద్య శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిభిరంలో పాల్గొని మాట్లాడారు. పాడి సంపదను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు బండారి సంద్యారాణి, పాయిలి కవిత, ఆల్డా డైరెక్టర్ ఇ మ్మడి దశరథ, వైద్యాధికారి డాక్టర్ యాకూబ్, గోపాల మిత్రలు వంగూరి గో విందు, సోమశేఖర్, నరేష్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు అందించాలని వినతి

గుండాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:

బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరుతూ గోపాలమిత్ర సంఘం ఆద్వర్యంలో ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డికి విన్నవించుకున్నారు. గత ఏడు మాసాలుగా వేతనాలు లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చైర్మన్ దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారు. బకాయి వేతనాలు విడుదల చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, గోపాల మిత్రలు వంగూరి గోవిందు, సోమశేఖర్, నరేష్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని పురపాలక కేంద్రంలోని సరస్వతి విద్యామందిర్ శాంతినికేతన్ హైస్కూల్‌లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, చిన్నారులు రాధా కృష్ణుల వేషదారణతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కృష్ణాష్టమి పురస్కరించుకుని ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగాప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం

అడ్డగూడూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మండె డాగుకె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ చెరిగిపోయిన జ్ఞాపకాలను చిరకాలం గుర్తు చేసేదే ఫోటో అని అలనాటి నుండి ఇప్పటి వరకు ఫోటోగ్రఫి రంగాల్లో రాణిస్తున్న ఫోటోగ్రాఫర్లకు అభినందనలు తెలుపుతూ ఫోటో గ్రాఫర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా అడ్డగూడూర్ మండల ఫోటోగ్రాఫర్ల కమిటిని ప్రకటించారు. అధ్యక్షులు కళాశ్రీ ప్రవీణ్ అలియాస్ చింత పరుషరాం, ప్రధాన కార్యదర్శిగా సుంకరబోయిన అఖిల్, గౌరవ సలహాదారుగా కడియం నాగయ్య, కార్యవర్గ సభ్యులుగా మారోజు మల్లయ్య చారి, భూపతి నాగరాజు, దయాకర్, సమ్మెట స్వామి, కడియం హేమంత్, చామల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Baddam Venkat Reddy, S/o Jagal Reddy, approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece and parcel of Open Plot No.329, admeasuring 144 Sq.yards or equivalent to 120.40 Sq.Mtrs, in Survey No.177, Block No.III, Nagaram Road Back Side, Residential Zone, Situated at Choutuppal Village, Choutuppal Revenue Mandal, Yadadri Bhuvanagiri District, under Choutuppal Municipality and Bounded as followes:- North: Plot No.330, South: Plot No.328, East: Plot No.298, West: 20' Wide Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

## రోగులకు పండ్లను పంపిణీ చేసిన వైద్యబృందం

**రామన్నపేట, ఆగస్టు19 ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సోవాల్లో భాగంగా శుక్రవారం స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ బి.వీరన్న ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరుల అశయాలను సాధించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇతర ప్రాణులకు సేవచేసినప్పుడే ప్రతీ ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ వైద్యులుగా ఆవార్డును పొందిన సందర్భంగా సూపరిండెంట్ వీరన్నను హెడ్‌నర్సు సువర్ణ, ఆఫీస్ సభార్డినేటర్ కొమ్ము వెంకటేశ్‌లను ఆసుపత్రి సిబ్బంది పూలమాలలతో, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిల, డాక్టర్ పారిజాత, హెడ్‌నర్సులు రాణి, పద్మ, విజయమ్మ, సుజాత, స్టాఫ్‌నర్సులు సైదమ్మ, స్వప్న, సునీత, కల్పన, సుశీల, అలివేలు, రావీటి సతీష్, సుమలత, సైదులు, రేష్మ, లతీఫ్, నిర్మల, సత్యనారాయణ, బొడ్డు శ్రీకాంత్, మేకల శ్రీరాములు, కొమ్ము ఉదయ్, కొమ్ము రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**రామన్నపేట, ఆగస్టు19 ప్రభాతవార్త**

పట్టణంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన కందుల సాయికుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్లఓని ఓ ప్రైవేటు అసుపత్రిలో చికిత్స పొందాడు. సాయికుమార్ సీ.యం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా భువనగిరి పార్లమెంటు సభ్యులు సహకారంతో మంజూరైన 21,000రూపాయల చెక్కును శుక్రవారం ఎం.పి.టీ.సి వనం హర్షిణీచంద్రశేఖర్ బాదితుని ఇంటివద్దకు వెళ్ళి వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడతూ బాదితులు సీ.యం రిలీఫఫ ఒడ్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి ఖర్చుఅయినా ప్రతీపైసా తిరిగి వారికి అందించేలా ప్రభుత్వం చెర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అబ్రహాంకుమార్, ఎం.డి కరీం, బండ లింగస్వామి, చెరుపల్లి సంతోష్, బోడ శ్రీనివాస్, కందుల శివ, దండుగుల సమ్మయ్య, గోవర్దన్, వీరమళ్ళ నరసింహ, మోటె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**నేడు విగ్రహ ప్రతిష్ఠ**

**నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త**

నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో నూతన నవగ్రహ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, శాస్రోక్తంగా నిర్వహింపబడుతున్నారు.ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్ వాసవి దంపతుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన నవగ్రహ శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గురువారం ప్రారంభమయ్యాయి.త్రయహ్నిక దీక్షతో శైవాగమన విధానాన్ని అనుసరించి బ్రహ్మశ్రీ రాగిచేడు శ్రీకాంత్ శర్మ బ్రహ్మత్వమున ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకి రామశర్మ, ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యుల పర్యవేక్షణలో నిర్వహింపబడుతున్న కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఉదయం 5.30 నిలకు వేదపారాయణము, గవ్యాంత పూజలు, మార్జనలు, గ్రామ ప్రదక్షణ, గ్రామ బలిహరణ, వాస్తుపూజ, వాస్తుబలి, వాస్తుహోమం, పర్యగ్నికరణము, 9గంటలకు లక్షణోద్ధారణ,జలాధివాసం, క్షరాధివాసం,నీరాజన మంత్ర పుష్పాలు,తీర్ధప్రసాద వినియోగము.గ్రామంలో విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.సాయంకాలం ధాన్యాదివాస ం, శాంతికుంభస్థాపన, యాగశాలార్చన, శాలాంగదేవతా హోమాలు, ధాన్యాదివాసాంగ, జలాధివాసాంగ, శాంతి, దిశా,తత్వాసు సంధాన అంగప్రత్యంగ, నవ గ్రహహోమాలు, మాలమంత్ర హోమాలు, మన్యుసూక్త హోమాలు, పంచశయ్యాధివాసం, నీరాజన మంత్ర పుష్పాలు, తీర్ధ ప్రసాద వినియోగములు జరిగినవి.ప్రతిష్ఠా మహోత్సవాలలో భాగంగా శనివారం విగ్రహ ప్రతిష్ఠా, ప్రాణప్రతిష్ఠా, ధ్రమ హారతి, దర్శనం ఇత్యాది కార్యక్రమాల అనంతరం మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలలో భాగం కావాలని ఉత్సవ కమిటి సభ్యులు కోరారు.కార్యక్రమాలలో చెర్వుగట్టు ఆలయ ధర్మకర్త పసునూరి శ్రీనివాస్,పసునూరి పాండురంగయ్య, చంద్రశేఖర్,బండారు రాంబాబు, బిల్లకంటి శ్రీకాంత్,మీలా కిషోర్, మంచికంటి శ్రీనివాస్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు19,ప్రభాతవార్త:**

మండలంలోని ప్రజలు శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు యాదవులు ఘనంగా జరుపుకున్నారు,మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీ కృష్ణన్ని జన్మదిన వేడుకలను యాదవులు భక్తి శ్రద్ధలతో ఉంటూ ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ గోర్లసైదమ్మశ్రీనివాస్ ఊట్టి తాడును లాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అన్ని గ్రామాలలోని యాదవ్ యువకులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు గోపిక, కృష్ణులుగా వేషదారణలు వేసి దేవాలయాలల్లో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో బోల్లిగోర్ల కొండల్,పిల్లి కృష్ణయ్య,లింగయ్య,వెంకటయ్య,కోటేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకుమార్ మేఘవాల్‌కు కొవ్వత్తులతో నివాళులు

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 19:**

అగ్రకుల అహంకారానికి రాజస్థాన్‌లో బలైన దళిత చిన్నారి ఇంద్రకుమార్ మేఘవాల్ హత్యను ఖండిస్తూ అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలో ఎమ్ఎస్ఎఫ్ అధ్వర్యంలో అత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్ఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా దళిత విద్యార్థులకు, మహిళలకు భద్రత కరువైందన్నారు. ఇలాంటి సంఘటనలు పుపరావృత్తం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చశ్రారు. కార్యక్రమంలో దుబ్బ సతీష్, యడవల్లి శ్రీనివాస్, కొరేపాక గౌతమ్, దుబ్బ కోటేష్, కొరేపాక కొండల్, దుబ్బ శ్యామ్, గురజాల ఉపేందర్, దుబ్బ వెంకటయ్య, యడవల్లి నాగరాజు, గురజాల చంటి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఫోటో గ్రఫీ డే

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 19:**

అనుముల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఫోటో గ్రఫీ డే, 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను హాలియా మున్సిపాలిటీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు చవ్వా వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణలు జెండా అవిష్కరణ చేశారు. అనంతరం హాలియా ప్రధాన వీధుల వెంట బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు నడ్డి మల్లేష్‌యాదవ్, గురజాల మహేస్, గుండెబోయిన నాగరాజుయాదవ్, అస్లాం, నవీన్, సంజీవరెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగార్జున, సందీప్, డీజే సందీప్, శంకర్, గురవయ్య, మహేష్, వృద్వీ, చారి, విక్రమ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 19:**

హాలియా మున్సిపాలిటీలోని న్యూకిడ్స్ పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని చిన్నారులు రాధాకృష్ణ వేషాధారణలో అలరించి వెల్‌బేబీ షో , ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అకట్టుకున్న చిన్నారులకు పాఠశాల డైరెక్టర్ మనాది శ్రీలత బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, శ్రీనివాస్, శైలజ, చాందిని, లక్ష్మి, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**ట్రైం పాఠశాలలో:**

ట్రైం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను అట్టాహాసంగా శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా రాధాకృష్ణుల వేషాదారణలో చిన్నారులు అలరించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, డైరెక్టర్లు కోటిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల సందర్భంగా వెల్‌బేబీ షో

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 19:**

ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని హాలియా మున్సిపాలిటీ హాలియా-2 అంగన్‌వాడీ కేంద్రంలో వజ్రోత్సవాల సందర్భంగా వెల్‌బేబీ షో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్‌భంగా పిల్లల బరువులు, పొడవులను తీసి అరోగ్యంగా వయస్సుకు తగిన బరువు, పొడవు గల పిల్లలను ఎంపిక చేశారు. అదే విధంగా పిల్లల యొక్క పోషణా స్థాఇని తల్లులకు తెలియజేసి వారికి పౌష్టికాహారం ఇవ్వాలని తల్లులకు తెలియజేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ రజిని, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ వజ్రమ్మ, నర్మద, అయా శంకరయ్య, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ కొరకే మన బస్తీ- మన బడి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎన్ఎస్పీ క్యాంప్ నందు మన బస్తీ- మన బడి పనులను స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య మని, రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయడం కోసం మన బస్తీ- మన బడి కార్యక్రమం రూపొందిందని ప్రభుత్వ పాఠశాలల్లో మద్య తరగతి విదా ్యర్థుల, వారి తల్లిదండ్రులు మంచి ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే ఎంతో గొప్పవారుగా అభివృద్ధి చెందారని వారు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని అనిత వారి కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు బీరువాను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స ప్రధానోపాధ్యాయులు రాధా దుర్గ, ఏఈ ఓబులేషు, ఉపాధ్యాయులు పుతిలీబేగం, అరుణకుమారి, హైమావతి, శివయ్య, అనిత, లక్ష్మీకాంత్, సుజాత, సీఆర్‌పిలు సైదులు, బ్రహ్మం, రమేష్, ఎంఐఎస్ సమీనా, ఇఆర్‌పి శ్రీనివాస్, జయరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయితీలలో బోర్డులతో ప్రజలకు మేలు జరిగిందేమి లేదు

**చండూరు రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం నూతన గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుందని, కేవలం బోర్డుల బోగమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని బిజెపి నాయకులు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కాసాల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్ _గా ఏర్పాటు చేసిన పంచాయితీలలో కనీసం రే షన్ దుకాణ సౌకర్యం లేకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు వారి మునుపటి గ్రామాల్లోకి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా కొత్తగా ఏర్పాటు అయిన ప్రతి పంచాయితీలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు సామా రఘుమారెడ్డి, మండలి సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**చండూరు రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్థానిక గాంధీజి విద్యా సంస్థల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజి విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, పర్వదినాలు తెలియజేసేలా చేసేందుకే ఈ వేడుకలను నిర్వహించామన్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. గోపికలు ఉట్టి లాగుతుండగా శ్రీ కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టిని కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, బాలు, కట్టెకోల వెంకట్రావ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌంట్ ఎల్‌బ్రస్‌ను అధిరోహించిన మండల వాసులు

**నిడమనూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన చాపల వెంకటరెడ్డి, కర్ర విజయలక్ష్మి దంపతులు యూరప్ ఖండంలోనే ఎత్తైన మౌంట్ ఎల్‌బ్రస్(5642 మీటర్ల ఎత్తు) అనే మంచు పర్వతాన్ని అధిరోహించారు. మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతలతో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలుల మధ్య భారత స్వాతంత్ర్యం దినోత్సవం రోజున విజయవంతంగా పర్వతాన్ని అధిరోహించి భారత జాతీయ జెండాను పర్వత శిఖరాగ్ర భాగాన ప్రదర్శించారు. రష్యా రాజధాని మాస్కో నుండి 3 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది పర్వతశ్రేణికి మాస్కో నుండి నాలుగు గంటల విమాన ప్రయాణం ద్వారా మినరల్ నివాడీ ప్రాంతాన్ని చేరుకుని అక్కడి నుండి సుమారు నాలుగు గంటల రోడ్డు ప్రయాణం ద్వారా పర్వత పాద ప్రాంతానికి చేరుకుని అక్కడి నుండి అతి కష్టమైన చలి వాతావరణం తట్టుకుంటూ పూర్తిగా మంచులోనే పర్వతారోహణ పూర్తి చేశారు. ఆగస్టు 15న ఉదయం 5.55 గంటల సమయంలో పర్వత శిఖరాగ్ర భాగాన దంపతులిద్దరు కలిసి భారత జాతీయ జెండాను ప్రదర్శించారు.

## శాఖాంబరిగా విజయదుర్గ

**నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర ్భంగా నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించారు. స్థానిక సాయిసప్తగిరి కూరగాయల మార్కెట్‌వారి సహకారంతో అమ్మవారిని శాఖాంబరి కూరగాయలతో అలంకరించగా భక్తులను ఆకట్టుకుంది. ఆలయపూజారి మూలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక వరలక్ష్మి వ్రతాలు, కుంకుమపూజలు నిర్వహించారు. శాఖాంబరిగా దర్శనమిచి ్చన అమ్మవారిని అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి ఏరా ్పటు చేసింది. భక్తులతో ఆలయం కికి ్కరిసి పో యింది.

## సాంప్రదాయసిద్ధంగా కృష్ణాష్టమి వేడుకలు

**నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం నేరేడుచర్లలో అత్యంత సాంప్రదాయసిద్ధంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గృహాలలో తమ చిన్నారులను కృష్ణుడు గోపికలుగా అలంకరించి తన్మయం పొందారు. స్థానిక శ్రీవాణి స్కూల్, అంజలి స్కూల్, కృష్ణవేణి సూ ్కళ్లలో విద్యార్థినీ, విద్యార్థులతో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చినా ్నరులను కృష్ణుడు గోపికలుగా అలంకరించి ఆయా పాఠశాలలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణుడు గోపిక అలంకరణలో ఉన్న చిన్నారులను చూసి తల్లిదండ్రులను, ప్రజలను ఆకట్టుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కృష్ణాష్టమి వేడుకలను గృహాలలో, పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**హుజూర్‌నగర్ ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర ్భంగా పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హస్పటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడమైంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వజ్రాల జయశ్రీ, డిటిసిఎస్ రాజశేఖర్, రైస్ మిల్లర్ ్స అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మీ నర్సింహారావు, శ్రీనివాస్, ఈగా కోటేశ్వరరావు, గుండా శ్రీనివాస్, కుక్క డపు కోటేశ్వరరావు, ఏటూరి రాంబాబు, గజ్జి శ్రీధర్, యాదగిరి, మిల్లర్ ్స తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి ఆధ్వర్యంలో తిరంగ్ జెండా ర్యాలీ

**తిరుమలగిరి ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత్ 75వ వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మున్సిపాల్టీకేంద్రంలో పాతఊరు నుండి తెలంగాణ చౌరస్తా వరకు 500 మీటర్ల భారీ జాతీయజెండాతో వివిధ స్కూళ్లు, కళాశాలల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో కోటాచలం మాట్లాడుతూ ఎంతోమంది త్యాగఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయులను ఎప్పటికీ మరిచి పోకుండా విద్యార్థులకు, యువతకు తెలియజేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శివకుమార్, ఎంఈవో ఐ.శాంతయ్య, సిహెచ్‌వో బిచ్చునాయక్, జాగృతి నాయకులు సతీష్‌రెడ్డి, గఫార్, తన్నీరు రాంప్రభు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తిరుమలగిరి ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలకేంద్రంలోని మోత్కూరు రోడ్డులో ప్రభోధ సేవా సమితి హిందు జ్ఞానవేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు తిరుమలగిరిలో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో హిందు జ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు బుద్ద వీరయ్య వీరభద్రమ్మ, తమ్మి అశోక్, నాగమణి, శ్రీను, స్థానిక వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

**మేళ్ళచెరువు ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, అన్ని దేవాలయాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీవరలక్ష్మి వ్రతాలు, సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, నర్సింహాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పే స్కేల్ జివోను విడుదల చేయాలి

**మేళ్ళచెరువు ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన వీఆర్ఏల సమ్మెలో సిఐటియు జిల్లా సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ జివోను వెంటనే విడుదల చేయాలనినిరుపేద వీఆర్ఏల న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో షేక్ జానిమియా, మాలపాటి వెంకమ్మ, మళ్ల అనంతరామమ్మ, కాకునూరు ఆనందరెడ్డి, ఆసోబు ఈశ్వర్, షేక్ అన్వర్, అబ్దుల్లా, ఎరకలపూడి వెంకటేశ్వర్లు, బెక్కెం కాశయ్య, యాం పంగు సంపత్‌తోపాటు అన్ని గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సామూహిక క్షీరాభిషేకం

**చిట్యాల, ఆగస్టు 19 ప్రభాతవార్త**

శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 1008 మంది మహిళల చేత శుక్రవారం సామూహిక క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి రజిత దంపతులు అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, శీల సత్యనారాయణ, మెండే సైదులు, జిట్టా చంద్రకాంత్, ఇమ్మడి వెంకన్న, గంటా శ్రీనివాస్‌రెడ్డి, వేలుపెళ్లి వెంకన్న, గంజి వెంకటేశం , బుద్ద విమల కృష్ణమూర్తి, పోకల అచ్చాలు, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనలు

**నడిగూడెం, ఆగస్టు 19 ప్రభాతవార్త**

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పూజలో పాల్గొని అమ్మవారికి గాజులు, పూలు, కుంకుమ, వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. కుంకుమ పూజ ప్రాధాన్యతను తెలియజేశారు. కోరిన కోరికలు తీరాలని అమ్మవారిని వేడుకున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల, ఆగస్టు 19 ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ చిట్యాల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. బిఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో క్లబ్ ఆధ్వర్యంలో 26 మంది పేదలకు సబ్సిడీ రూపేనా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, ఐదు సైకిళ్లు ఉచితంగా విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రోటరీ క్లబ్ ఇన్‌స్టాల్ ఆఫీసర్ డాక్టర్ ఎంపళ్ల బుచ్చిరెడ్డి, ఇంట్రడక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా మందడి జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా గుండెబోయిన సైదులు, కోశాధికారిగా దేవరపల్లి భగవంతరెడ్డి, సభ్యులుగా మేడి ఉపేందర్, గాలి యాదగిరి, ఎడ్ల శ్రీశైలం, వరకాంతం భాస్కర్‌రెడ్డి, చిర్రబోయిన యాదయ్య, గడ్డం సత్తిరెడ్డి, మేకల భిక్షం, ఏనుగు రవీందర్‌రెడ్డి, నామని రాజేష్, కొత్తూరు రాము, మారగోని రమేష్, కంభంపాటి నరసింహ, గుండెబోయిన శ్రీనివాస్, బెల్లి సైదులు, వంగాల సాయి, కన్నెబోయిన శ్రీనులను సభ్యులుగా ఎన్నుకున్నారు.

## వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన శ్రీ కృష్ణుని, గోపికల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడుతూ ఉడ్లు కొట్టారు. ఉట్టి కొట్టిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొడిగె విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, రెడ్డిమల్ల ప్రశాంతి, మునుకుంట్ల వేణు, మర్రి రామలింగం, పిల్లి మహేష్, రొండి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రంగోలీ వేడుకలు

**కేతేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చీకటిగూడెం గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని అందజేశారు. ప్రధమ బహుమతి కోట అంజమ్మ, ద్వితీయ బహుమతి వనపర్తి శిరీషలు గెలుపొందారు. గ్రామ సర్పంచ్ కోన వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి నర్మద, ఉప సర్పంచ్ శ్రీలత, వార్డు సభ్యులు నర్సయ్య, వినోద, విజయ్, ప్రధానోపాధ్యాయురాలు సుశీల, పంచాయితీ కార్యదర్శి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన పొలాలను పరిశీలించిన ఎడిఎ

**కేతేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో వెదజల్లే పద్ధతిలో 8 ఎకరాల్లో సాగు చేసిన వరి పంటను శుక్రవారం నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ పద్ధతిలో కూలీల కొరతను అధిగమించడమే కాకుండా పంట పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చున్నారు. అదే విధంగా పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. వానాకాలం పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఓ పురుషోత్తం, ఎఈవో ఉమేష్, రైతులు వేణుగోపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మివ్రతాలు

**కోదాడ రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో త్రిశక్తి శాంభవిపీఠం పీఠాధిపతి విష్ణుబొట్ల హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ దంపతులు చేతుల మీదుగా సామూహిక వరలక్ష్మి వ్రతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యుల లాంటి పట్టణ ప్రజలతో కలిసి వ్రతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ముత్తవరపు పాండురంగారావు, పెండెం వెంకటేశ్వర్లు, మదార్‌సాహెబ్, సుశీల రాజు, గుండపునేని నాగేశ్వరరావు, రామినేని సత్యనారాయణ, మేళ్లచెరువు కోటేశ్వరరావు దంపతులు, సైదులు, ఎర్నేని కుసుమ, ఇతర పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**కోదాడ రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో ఖోఖో పోటీల్లో మండల పరిధిలోని కూచిపూడికి చెందిన కవితమ్మ స్టార్స్ ఖోఖో టీమ్ ఎంపికై జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో కోదాడ మండలానికి గుర్తింపు తీసుకువచ్చిన కూచిపూడి కవితమ్మ స్టార్స్ టీమ్‌ను ఎంపిపి చింతా కవితారెడ్డి శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి మండలానికి ఎంపికై మండలం నుండి జల్లాకు ఎంపికై జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన కూచిపూడి కవితమ్మ స్టార్స్ టీమ్‌ను అభినందిస్తూ యువత క్రీడల్లో రాణించి గ్రామానికి, మండలానికి, జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, క్రీడల్లో మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ కూచిపూడి కవితమ్మ స్టార్స్ టీమ్ రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభ చాటాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ

**కోదాడ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి తరం ఎందరో అమరులైన వీరుల త్యాగాలను స్మరిస్తూ వాటి ఫలితంగా లభించిన స్వాతంత్ర్య ఫలాలను భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు మహిళల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 వరకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు, అందులో భాగంగానే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైనట్లు తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సిబ్బంది తీసుకెళ్లాలని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఝాన్సీరాణి, విజయ్‌కుమార్, స్టాఫ్ నర్సు మంగమ్మ, సతీష్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ లింకు చేసుకోవాలి

**మునగాల, ఆగస్టు 19 ప్రభాతవార్త**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ గుర్తింపుకు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణానాయక్ తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, మొబైల్ నెంబర్‌లను ఆయా గ్రామాల్లోని బిఎల్‌వోలకు, మీ సేవ, సిఎస్‌సి, నెట్ సెంటర్ల వద్దకు వెళ్లి ఓటర్ కార్డుకు ఆధార్ లింకు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓటర్ గుర్తింపు కార్డు కలిగిన వారు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

**మునగాల, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు ఇతర వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవాలని, దీంతో వారికి ఒక్క రోజు అన్నదానంతో ఆకలి తీర్చి మానవతా దృక్పథంతో వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిడివో వెంకటేశ్వర్లు, పందిరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నడిగూడెం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి విజయ్‌కుమార్ భవాని దంపతులు సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ పిలుపు మేరకు అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ, సిడిపివో అనంతలక్ష్మి ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## ప్రమాదవశాత్తు ఎల్ఐసి ఏజెంట్ మృతి

**పాలకవీడు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో ఎల్ఐసి ఏజెంట్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామ శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌పట్టణానికి చెందిన దివ్యాంగుడు షేక్ హుస్సేన్ ఎల్ఐసి ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మండలంలోని జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో ఎల్ఐసి ప్రీమియంలు చెల్లించుకుని తన మూడు చక్రాల వాహనంపై స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా గుడుగుంట్లపాలెం గ్రామ సమీపంలో గేదెలు అడ్డుగా రావడంతో వాహనంపై నుండి కిందపడిపోవడంతో చికిత్స నిమిత్తం పోలీసులు హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని సోదరుడు షేక్ నజీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

**నడిగూడెం, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో కృష్ణాష్టమి సందర్భంగా శుక్రవారం విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. గోపిక, చిన్నికృష్ణుడి వేషధారణలో విద్యార్థులు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఉట్లు కొట్టారు. సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బయోమెట్రిక్ ఏర్పాటు

**నడిగూడెం, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బయోమెట్రిక్ యాక్టివేషన్ ప్రక్రియను శుక్రవారం ఎంఈవో సలీం షరీఫ్ పరిశీలించారు. సెప్టెంబర్ 1 నుండి అన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజరును వినియోగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, మహేష్, సురేష్, మధు, రామారావు, గురుస్వామి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు

**నడిగూడెం, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. 100 మంది విద్యార్థులు పోటీలో పాల్గొని రంగు రంగులతో ముగ్గులను వేశారు. విద్యార్థులు వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. అదే విధంగా కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన ఏవో

**చిలుకూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండలంలోని రెవిన్యూ గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా రైతులు వేసిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారులు ప్రత్యేక పంట నమోదు సాఫ్ట్‌వేర్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. శుక్రవారం పంటల నమోదు కార్యక్రమాన్ని ఎవో బి. రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాలుగు రెవిన్యూ గ్రామాల పరిధిలో సుమారు 14 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను వేయడం జరిగిందని, రైతులు వేసిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారులు నమోదు చేయడం కూడా జరిగిందన్నారు. వచ్చే 20 రోజుల్లో మండలంలో అన్ని గ్రామాల్లో కూడా రైతులు పంటలు వేయడం పూర్తి అవుతుందని, అదే విధంగా వ్యవసాయ విస్తరణాధికారులు కూడా నమోదు చేయడం పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు చంద్రశేఖర్, శిరీష, ప్రవీణ, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా సమాఖ్య రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**చిలుకూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని డిఎన్ భవన్‌లో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు, విద్యార్థినిలపై దాడులు జరుగుతున్నప్పటికీ పాలకవర్గాలు వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ మహాసభలకు చిలుకూరు మండలం నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాతులూరి అలివేలు, మహిముదాబేగం, అనంతుల కౌసల్య, స్వరాజ్యం, లక్ష్మి, గురులక్ష్మి, అపరాజ్యం, దొడ్డా పార్వతమ్మ, పుట్టపాక కళావతి, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం - పట్టించుకోని అధికారులు

**మునగాల, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని తాడ్వాయి గ్రామ శివారులో గల గురప్ప వాగుపై గల రోడ్డు దెబ్బతిన్నది. భారీ వర్షాలకు తోడు తీవ్రమైన వరదలు రావడంతో ఇరువైపులా రోడ్డు కొట్టుకుపోవడంతో రెండు అడుగుల లోతు బ్రిడ్జిపై రోడ్డు దెబ్బతినడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాల ఎక్కువగా అవుతున్నాయన్నారు. వెంటనే ఆర్అండ్‌బి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## డాక్టర్ లక్ష్మణ్‌కు ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

**ఆలేరు టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

బిజెపి రాజ్యసభ సభ్యులు, ఓబిసి మోర్చ జాతీయ అధ్యక్షులు పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ లక్ష్మన్ జనగాం వెళ్తుండడంతో ఆలేరు ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారిపై ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, కౌన్సిలర్ సంగు భూపతి, నాయకులు తునికి దశరథ, జూల శ్రీధర్, నరేందర్‌నాయక్, పులిపలుకుల మహేష్, కల్లెం రాజు, జూకంటి సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**హుజూర్‌నగర్ ఆగష్ట్ 19 ప్రభాతవార్త**

స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హస్పటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడమైంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వజ్రాల జయశ్రీ, డిటిసిఎస్ రాజశేఖర్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీనర్సింహారావు, శ్రీనివాస్, ఈగా కోటేశ్వరరావు, గుండా శ్రీనివాస్, కుక్కడపు కోటేశ్వరరావు, ఏటూరి రాంబాబు, గజ్జి శ్రీధర్, యాదగిరి, మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 19 ప్రభాతవార్త**

శ్రీకృష్ణ జన్మ నక్షత్రం సందర్భంగా శుక్రవారం యాదవ సంఘభవనం మిర్యాలగూడలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. మిర్యాలగూడ యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌యాదవ్, గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి సంఘం చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌లు అతిథులుగా హాజరై మాట్లాడారు. కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్లు కొట్టుట సాంప్రదాయాలకు ప్రతీక అని, కుండ చీకటికి ప్రతీక అయితే వెన్న, వెయ్యి, పాలు వెలుగుకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అజ్ఞానము అనే చీకటి నుంచి జ్ఞానం తీసుకరావడానికి కృష్ణాష్టమి రోజు ఉట్లు కొట్టే వేడుకలు జరుపుతారని పేర్కొన్నారు. దేవదేవుడైన శ్రీకృష్ణుడు రోజు ఉట్లు కొట్టే వేడుకలు జరుపుతారని పేర్కొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం మిర్యాలగూడ పురవీధుల్లో యాదవుల సాంప్రదాయ నృత్యాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), జిల్లా అధ్యక్షులు లొడంగి గోవర్ధన్‌యాదవ్, పిసిసి కార్యవర్గ సభ్యులు పగిడి రామలింగయ్యయాదవ్, విద్యావంతుల వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సర్నాల వెంకయ్య, యాదవ ఉద్యోగుల సంఘం బాధ్యులు గుడిపాటి కోటయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, పొదిల వెంకన్నయాదవ్, మట్టపల్లి సైదులుయాదవ్, జటంగి వెంకటనర్సయ్య, చిమట మల్లయ్య, చింతలచెరువు లింగయ్య, దారం మల్లేష్‌యాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఎల్లయ్య, జంగా లక్ష్మణ్‌యాదవ్, డిబిఆర్‌యాదవ్, గంగుల బిక్షం, మహేష్, సాయి, చిన్నాల అంజి, చేగొండి మురళి, చిమట ఎర్రయ్యయాదవ్, ఉరిబండి శ్రీనివాస్, జవ్వాజి సత్యనారాయణయాదవ్ తది తరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు ఎస్‌లో....**

విద్యార్థులు వివిధ వేషధారణలో వచ్చి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయడం కోసం పండుగలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ శ్రీను ఉపాధ్యాయులు గురు చరణ్ సైదులు గురవయ్య సుచిత్ర శిల్పా గీతాంజలి ఉమామహేశ్వరి సుధ మహేష్ జహీర్ బాబా రజాక్ మహేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం, చెవిటిమూగ పాఠశాలల్లో పండ్ల పంపిణీ

**మిర్యాలగూడ రూరల్, అగస్టు 19 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలో మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అధ్వర్యంలో చెవిటిమూగ పాఠశాలలో పండ్లు ఎంపిపి నూకల సరళ హన్మంతరెడ్డి, జడ్‌పిటిసి తిపర్తిన విజయసింహారెడ్డిలు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, టైఫిస్ట్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ తప్పక నమోదు చేసుకోవాలి ఏవో

**నాగారం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

రైతులు ఈ కేవైసీని తప్పకుండా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గణేష్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామం కామన్ సర్వీస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ లబ్ధిదారులు ఈ కేవైసీ నమోదు చేసుకునేందుకు గడువు మరోసారి పొడిగించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పీఎం కిసాన్ ఈ కేవైసీ నమోదుకి ఆగస్టు 31 చివరి తేదీ అన్నారు. ఈ కార్యక్రమం లో సుదర్శన్, ప్రబుదాస్ శ్రీశైలం రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**ఫ్రీడం కప్ విజేతగా ప్రెస్‌క్లబ్ జట్టు**

**మిర్యాలగూడ అర్బన్, అగస్టు 19 ప్రభాతవార్త**

ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ అధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫ్రీడమ్‌క్లబ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిశాయి. ఫైనల్‌లో మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్ జట్టు, రెవిన్యూ అధికారుల జట్లు తలపడ్డాయి. ఈ పోటీల్లో సీనియర్ జర్నలిస్ట్ ఖాజాహమీదొద్దీన్ టాస్‌వేసి ప్రారంభించారు. మొదటగా బ్యాటింగ్ చేసిన మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 87 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన రెవిన్యూ అధికారుల జట్టు 10 ఓవరల్లో 71 పరుగులు చేశారు. దీంతో 16 పరుగుల తేడాతో మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్ జట్టు గెలుపొందింది. విజేతగా నిలిచిన మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్ జట్టుకు రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాల రాజుయాదవ్, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థలు మెమోంటోలు అందజేసి అభినందించారు. పాల్గొన్న క్రీడాకారులందరికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, నిర్వాహకులు కావలి వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అయూబ్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజ్, జర్నలిస్టులు గుండా మహేష్, నరేందర్‌రెడ్డి, ఖాజా నాజీమోద్దీన్, ప్రభ వెంకన్న, యాదగిరి, ఉప్పతల మహేష్, కాతోజు నాగాచారి, అర్షద్‌ఖాన్‌తో పాటు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రయంలో పండ్లు స్వీట్లు పంపిణీ

**నాగారం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

75వ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని అనాధ ఆశ్రమంలో పండ్లు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగారం మండల ఎంపీపీ మణి వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మణిమాల ఎంపీడీవో శోభారాణి దారా శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ గట్టు నరసింహారావు ఎంపీటీసీ శోభారాజు ఉప సర్పంచ్ నరేష్ గ్రామ సెక్రెటరీ జిందగీరి టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకన్న రాజు ముదిగొండ లాజర్ తదితరులు పాల్గొన్నారు

## వీఆర్ఏలకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**పెన్ పహాడ్, ఆగస్ట్ 19, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో నిరవధికంగా జరుగుతున్న వీఆర్ఏల సమ్మె శుక్రవారం నాటికి 26 వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా వీఆర్ఏల జిల్లా జే ఏ సి చైర్మన్ గొబ్బి నరసయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్స్ ఇవ్వాలని, 57 సంవత్సరాలు పైబడిన వారి కుటుంబంలో వారసులకు ఉద్యోగం కల్పించాలని, పే స్కేల్ జిఓను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షులు పఠాన్ జానీ పాషా, వీఆర్ఏల మండల ఉపాధ్యక్షుడు మద్దెల మధుసూదన్, కార్యదర్శి మీసాల పద్మ నాగయ్య, జానీ పాషా, వెంకటయ్య, వెంకన్న, రామకృష్ణ, జానయ్య, యాదయ్య, పిచ్చమ్మ, ఎల్లమ్మ, లక్ష్మి, రాణి, ప్రభాకర్, రాజు, జక్కి నరసయ్య, వీరయ్య, వెంకటేష్, పాషా,బిక్కన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆధీనంలో ఉన్న భూమికి వెంటనే పట్టాలు ఇవ్వాలి

**పెన్‌పహాడ్,ఆగస్ట్19,ప్రభాతవార్త:**

2006వ సంవత్సరంలో పేదల ఇండ్ల నిర్మాణం కోసం రైతుల వద్ద కొనుగోలు చేసిన భూమిని పేదల ఇంటి నిర్మాణానికి వెంటనే కేటాయించి పేదలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పేదల ఇండ్ల స్థలాల కోసం గత ప్రభుత్వాలు కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో గ్రామంలోని సర్వే నెంబర్ 73/ ఇ లో2.6 గుంటల భూమిని బలహీన వర్గాల కాలనీ నిర్మాణం కోసం రైతు నుండి భూమిని కొనుగోలు చేశారని, అట్టి భూమి కొనుగోలు చేసి16 సంవత్సరాలు అవుతున్న నేటికీ లబ్ధిదారులను గుర్తించి పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అత్యధికంగా దళితులు ఉన్నారని వీరి లో అత్యధిక మందికి సొంత ఇల్లు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలను గుర్తించి ఇండ్ల స్థలం కేటాయించాలని కోరారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు మట్టిపల్లి సైదులు,రణపంగ కృష్ణ, చినపంగి నరసయ్య,విరబోయిన రవి,అంబెడ్కర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందాలి

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

పేషంట్లు, ఖైదీలకు స్వీట్లు పండ్లు పంపిణీ

జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

సూర్యాపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:

స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక సబ్ జైల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యస్.పి. రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ పి. అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లలితా ఆనంద్ లతో కలిసి స్వీట్లు, పండ్లు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు తీసుకుంటున్నవారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల పై గర్భిణీలకు అవగాహన కల్పిస్తూ ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచుతున్నామని అన్నారు.వార్డుల్లో కలియ తిరిగి అందుతున్న వైద్య సేవలపై బాలింతలను, రోగులను అడిగి తెలుసుకున్నారు . ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో సాదారణ ప్రసవాలు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. సబ్ జైల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఖైదీలకు స్వీట్లు, పండ్లు అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబంతో కలసి ఉండే సమయంలో కనికావేశంలో తెలియని తప్పులకు ఖైదీలుగా మారి జైలు జీవితం గడుపుతూ ఎంతో విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం విచారకరమని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రాజేంద్ర కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు ట్సు. మురళీధర్ రెడ్డి, పి.డి. కిరణ్ కుమార్, డి.యస్.పి. నాగభూషణం,తహసీల్దార్ వెంకన్న, జిల్లా అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో బిక్షాటన చేస్తున్న వి.అర్. ఏ లు

సూర్యాపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:

కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై వీఆర్ఏలు గత 26 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు.సమ్మెలో భాగంగా జేఏసీ పిలుపుమేరకు సూర్యాపేట మండల వీఆర్ ఏ లు పిఎస్ఆర్ సెంటర్ నుండి ఆర్డీఓ ఆఫీస్ వద్ద బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం వీఆర్ఏలకు పేస్కేల్ ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ముఖ్యమంత్రి హామీలను అమలు చేయాలని,పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని అనేకమార్లు సీసీఎల్ఏ కలెక్టరేట్ ఆర్డిఓ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిరాహార దీక్షలు అనేక నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మె చేయాల్సి వచ్చిందని అన్నారు. గత 26 రోజులుగా సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం జోక్యం చేసుకొని వీఆర్ఏ జేఏసీ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను చర్చించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్ఏల సంఘము కో చైర్మన్ మామిడి సైదులు, శ్రీనివాసులు, తండు నగేష్ ,సంతోష్ రెడ్డి ,నజీర్, శ్రీను నాగరాజు , రాజ్యలక్ష్మి ,సైదమ్మ, సునీత ,చైతన్య ,సరిత, శ్రీను, నాగరాజు, వెంకన్న, లింగయ్య,జనయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తుంగతుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామాలలో చిన్నారులు శ్రీకృష్ణుడు రాదాల వేషం ధరించి భజరే నందగోపాల హరే. ముకుందా ముకుందా అంటూ చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలతో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి .భక్తులు ఉదయాన్నే దేవాలయంలో అభిషేక అర్చనాదులు చేపట్టారు. తులసిదళములతో పుష్పమాలలను స్వామివారికి అర్పించారు. ఉదయం 8 గంటల నుండి దేవాలయాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణ స హస్రనామార్చన చేసి బాజా భజంత్రీలతో ఉట్లు కొట్టించారు. ఉట్లు కొట్టడంలో యువకులు పెద్ద ఎత్తున పోటీ పడడంతో కోలాహాలంగా మారింది. శ్రీకృష్ణ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా భద్ర మాసం 8 వ రోజున ఈ పండుగ నిర వ్హహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు భక ్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిరియం చిల్డ్రన్ హోంలో వజ్రోత్సవ వేడుకలు

వేములపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆధ ్వర్యంలో స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని మిరియం చిల్డ్రన్ హోంలో చిన్నారులకు, వృద్ధులకు స్వీటు, పండ్లు పంపిణీ చేసి పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన్‌శశిధర్‌రెడ్డిలు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి పల్లా వీరయ్య, దామరచర్ల ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జి.రాజేశ్వరీ, చిల్డ్రన్ హోం నిర ్వహకులు బి.సరోజనీ, రమణీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దారుల నుండి చెరువు కాలువను కాపాడాలి

స్థానిక సర్పంచ్ నేనావత్ శివయ్య ఆధ్వర్యంలో

రైతులు ఆర్డిఓ, ఇరిగేషన్ డిఈకి వినతి

దేవరకొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:

కొంతమంది కబ్జాదారులు దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండా పరిధిలో ఉన్న చెరువు కాలువను అక్రమించడమే కాకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని స్థానిక గ్రామ సర్పంచ్ నేనావత్ శివయ్య పేరొ ్కన్నారు. గురువారం అక్రమ దారుల నుండి చెరువు కాలువను కాపాడాలని దేవరకొండ ఆర్డిఓ గోపిరామ్, ఇరిగేషన్ డిఈకి రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కొంతమంది చెరువు కింద భూమిని కొనుగోలు చేసి పక్కనే ఉన్న కాలువను అక్రమించి మూసి వేయడంతో చెరువు నుండి వచ్చే జాలునీరు, వర్షం కురిసినప్పుడు వచ్చే వరదలతో పంట పొలాలు మునిగిపోయి నీటి కుండల తలపిస్తూ వరి, పత్తి పంటల రైతులు లక్షల రూపాయల వరకు నష్టాలు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 ఫీట్ల కాలువను అక్రమదారులు అక్రమించుకొని రైతులు కాలువ పనులు చేపట్టకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆర్డీవోకు వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఉన్న చెరువు కాలువను పునరుద్ధరించి రైతులను కాపాడాలని ఆర్డిఓ, ఇరిగేషన్ డిఈ ని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కట్ట కొమ్ము తాండ రైతులు పాల్గొన్నారు.

## మునుగోడు బహిరంగ సభను విజయవంతం చేయాలి

చందంపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ చందంపేట మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోలేపల్లి స్టేజీ వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి మండలాధ్యక్షుడు పాత్లావత్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మునుగోడులో జరిగే బహిరంగ సభకు మన మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్, కొమ్ము వెంకటయ్య, శ్రీను, వినోద్‌చారి, మోతిలాల్, వెంకట్, రెడ్డి ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రవేశికకు ప్రేరణ:

#### అమెరికా రాజ్యాంగం:

రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.

ప్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.

రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.

లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

### ప్రవేశిక:

భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ

–సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని

–ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,

–వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

### ప్రవేశిక అర్థవివరణ:

భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.

1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.

2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

### సార్వభౌమాధికారం:

భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.

### సామ్యవాదం:

1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.

1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.

### లౌకిక:

ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.

ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

### ప్రజాస్వామ్యం:

అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.

1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

### గణతంత్ర రాజ్యం:

భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

### రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:

ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.

సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను–ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను –ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

### చట్టం అమలు తేది:

1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

### ప్రవేశికలోని ఆదర్శాలు:

#### స్వేచ్ఛ:

ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్భందాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.

#### సమానత్వం:

పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.

#### సౌభ్రాతృత్వం:

సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.

జాతీయ ఐక్యత, సమగ్రత:

దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.

సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.

# నేడు మునుగోడులో ముఖ్యమంత్రి బహిరంగ సభ

-సభలో ముఖ్యమంత్రి వరాల జల్లు

-మునుగోడు గోస తీరేనా

-కీలక ప్రకటనలు ప్రకటించే అవకాశం

-నెరవేరనున్న దశాబ్ధాల చిరకాల డిమాండ్‌లు ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించే అవకాశం

-మునుగోడు ఉప ఎన్నికల్లో మరోసారి కూసుకుంట్లకు టికెట్

-అధికారికంగా వెల్లడించనున్న ముఖ్యమంత్రి కెసిఆర్

-పలువురిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జగదీష్‌రెడ్డి

-మునుగోడులో ప్రాజెక్టుల గోడు సమస్య పరిష్కారమయ్యేనా..

నల్లగొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేడు మునుగోడులో జరిగే ప్రజా దీవెనసభ, ఉప ఎన్నిక ప్రచార శ్రీకాంనికి రానున్నారు. ఈ సందర్భంలో మునుగోడు నియోజకవర్గంలో గత దశాబ్ధాలుగా నెలకొన్న చిరకాల డిమాండ్లు తొలగిపోనున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడు నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన ఉప ఎన్నికకు వరాల జల్లు కురిపించే అవకాశం ఉంది. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికను ముఖ్యమంత్రి చంద్రశేకర్‌రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు బాధ్యతలను జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి అప్పగించారు. జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాలలో జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. మండలాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి దృష్టి కి వెళ్లిన సమస్యలు ప్రజాదీవెన సభలో పరిష్కారం అయ్యే అవకాశం ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. మునుగోడుపై ఫోకస్ పెట్టిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు విజయం సాధించడం కొరకు ప్రత్యేక దృష్టి సారించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ప్రభుత్వం వెంటనే గట్టుప్పల మండలంను ఏర్పాటు చేసింది. దీంతో పాటు రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఎదురుచూస్తున్న ఆసరా పెన్షన్లను ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన 10లక్షల ఆసరా పెన్షన్ విడుదల చేసి నియోజకవర్గ స్థాయిలో అర్హులైన ప్రతి ఒకరికి అందించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారులు గుర్తించేందుకు రంగం సిద్ధమైన అధికార పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. మునుగోడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రజాదీవెన సభలో నెరవేరనున్న సమస్యలు ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, చౌటుప్పల్‌ల్లో డిగ్రీ కళాశాల, ఈ ప్రాంతంలో 100పడకల ఆసుపత్రి, చండూరును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించే అవకాశ, అంతర్గత రోడ్డు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్ ప్రకటించే అవకాశం. ప్రజా దీవెన సభకు మునుగోడులో భారీ బందోబస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా ఎస్‌పి రెమా రాజేశ్వరీలు పరిశీలించారు. ఏలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచే విధంగా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి ప్రజా దీవెన సభ విజయవంతం చేసేందుకు జిలా్ల మంత్రి జగదీష్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించి అధికారులను, నాయకులను అప్రమత్తం

## నా రాజీనామాతోనే మునుగోడులో పరుగులు తీస్తున్న అభివృద్ధి

మునుగోడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఎమ్మెల్యేగా గెలుపొంది మూడున్నర సంవత్సరాలుగా నమ్మి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయలేకపోవడంతో తన రాజీనామాతోనైనా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలని రాజీనామా చేయకముందే అమిత్‌షాను కలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి గత ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గట్టుప్పల్ మండలంతో పాటు రాష్ట్రంలో 12 మండలాలను ప్రకటించడం పట్ల తన రాజీనామా ఫలితం ఊకే పోలేదని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం గెలుపొందిన తరువాత హామీలు విస్మరించడం కెసిఆర్‌కు కొత్తేమీ కాదన్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం వందలసార్లు అపాయింట్‌మెంట్ కోరితే స్పందించని కెసిఆర్ రాజీనామా చేస్తానని ప్రకటించకముందే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదంటే కేవలం తన రాజీనామా పుణ్యమేనని నియోజకవర్గ ప్రజలకు అర్థమైందన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే మునుగోడు, దేవరకొండ, నల్లగొండ నియోజకవర్గాలకు సాగు, తాగు నీరు అందే అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేస్తే కోమటిరెడ్డి బ్రదర్స్‌కు పేరు వస్తుందని నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకున్నంత మాత్రాన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి అయినట్లేనా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎనిమిదేళ్లలో ఏమి అభివృద్ధి చేశావని నియోజకవర్గంలో అడుగు పెడుతున్నావో సమాధానం చెప్పి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వివేక్, రమేష్ రాథోడ్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పాల్వాయి జితేందర్‌రెడ్డి, మేకల ప్రమోద్‌రెడ్డి, అయితగోని విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 16గేట్ల ద్వారా కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు

నాగార్జునసాగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ జలాశయానికి నీటి వరద కొనసాగుతుండడంతో శుక్రవారం 16గేట్ల ద్వారా 123216క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణ డెల్టాకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 590అడుగులకు గాను 586.20 అడుగులుగా ఉంది. టిఎంసిలలో 301.3570లకు సమానం. కుడికాలువకు 8542క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8193క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,927క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి 600క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా400క్యూసెక్కులు నీరు విడుదల అవుతుంది. పూర్తి నీటి విడుదల 174167క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను 269.70అడుగులు, టిఎంసిలలో 214.8450కు సమానం. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు 308664క్యూసెక్కులుగా ఉంది.

## జిల్లా కాంగ్రెస్‌కు మరో భారీ షాక్

మునుగోడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల వేళ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్టా రాకేష్ యాదవ్, నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డిలు యువజన కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు.

## హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

మునుగోడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నేడు జరగనున్న కెసిఆర్ ప్రజా దీవెన సభలో భాగంగా హెలిప్యాడ్ స్థలాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ వినయ కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరిలు పరిశీలించారు. ప్రజా దీవెన సభ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని వారు పోలీస్‌శాఖకు సూచించారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్



బీబీనగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికలతో రాష్ట్రంలో కుటుంబ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని రాజ్యసభ సభ్యులు, బిజెపి కేంద్ర ఎన్నికల కమిటి, ఓబిసి సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి నివాస గృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం కోసమే కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నట్లు అయిందని ఆవేధన వ్యక్తం చేశారు. రాజకీయ అండదండలతో తప్పించుకునే అవినీతి పరులకు ఎవ్వరూ మద్దతు ఇవ్వకూడదన్నారు. అవినీతి కుటుంబ పార్టీలు రాజ్యాంగబద్ధ సంస్థలకు రాజకీయ రంగులను ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు బ్లండర్ అని ఆయన విమర్శించారు. కేసిఆర్ కాళేశ్వర్‌రావు కాదు కాజేశ్వర్ రావు అని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని దాని ఆదాయం తెచ్చే ప్రాజెక్టులా అధికార పార్టీ మార్చుకుందని ఆరోపించారు. కేసిఆర్ చేసిన పాపాలు బరించలేక గోదావరి తల్లి కాళేశ్వరాన్ని ముంచి అవినీతిని బహిర్గతం చేసిం దని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో వేల కోట్లు దుర్వినియోగం చేసిన కేసిఆర్‌కు కాళేశ్వర్‌రావు అని కాకుండా కాజేశ్వరావు అని పేరు పెట్టాలని చురుకులంటించారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే అని ఆరోపించారు. 12 మంది ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లోకి పోయినా స్పందించని కాంగ్రెస్ నైజాన్ని గ్రహించే రాజ్‌గోపాల్‌రెడ్డి బిజెపిలో చేరుతున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారుతుందని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.

## గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో మోసపోయిన వ్యక్తి

అడ్డగూడూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

అడ్డగూడూర్ మండల పరిధిలో ఒక దొంగతనం కేసు పోలీస్ స్టేషన్ లో నమోదైంది. ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం బాధిత ఎడు గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన వల్లపు మదు ట్రాక్టర్ డ్రైవర్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ కోసం టూ వీలర్‌పై బలయల ఎదేం ాడు. తిరుమలగిరిలో ఒక శుభకార్యానికి హాజరై మోత్కూర్‌కు వెళ్తుండ గా కోటమర్తి గ్రామ సమీపంలో చిర్రగూడూర్ స్టేజి వద్ద ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్టు కోరగా మదు తన స్నేహితుడు ఎనుగుల మదు కోటమర్తి గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి వస్తుండగా అదే గుర్తు తెలియని వ్యక్తులు మళ్లి అతని బైక్ ఆపి వాహనం వెళ్తుండగా చాతిపై వెనుక నుండి దాడి చేసి బైక్, వివో మొబల్ ఫోన్‌ను అపహరించి వెళ్లిపోయారు. ఫిర్యాదుదారులు మదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్‌లో దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ తెలిపారు.

